

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 16 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6


## తాస్కానిగూడం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

**గ్రామస్తులకు,పోలీసులకు మధ్య తోపులాట**

**పోలీసులు కొట్టడం వల్లనే శివ చనిపోయాడని కుటుంబ సభ్యుల ఆరోపణ**

**ష టీం సీఐ ని సస్పెండ్ చేయాలని డిమాండ్**

**అమ్మాయి ఇంట్లో మృతదేహం ఉంచి గ్రామస్తుల నిరసన**



**నల్లగొండ, ఏప్రిల్ 15(మనం ప్రతినిధి ) :** నల్లగొండ జిల్లా చండూరు మండల పరిధిలోని తాస్కానిగూడం గ్రామంలో శనివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులకు, గ్రామస్తులకు మధ్య తోపులాట జరిగింది. గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల 5లో...

# తప్పిదం.. ఎవరిది..?



**గొర్రెల పంపిణి రవాణా టెండర్లపై ఆరోపణలు**

**పాతవారికే లబ్ధి చేకూరేలా ఆ శాఖ నిర్వహకుల ప్రయత్నాలు**

**సకాలంలో దరఖాస్తు ఇవ్వలేదనే సాకుతో తిరస్కరణ**

**అధికారి నిర్లక్ష్యంతో అర్హత కొల్పోయానంటున్న కాంట్రాక్టర్**

**తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధితుని మొర**

**సూర్యాపేట ఏప్రిల్ 15 మనం ప్రతినిధిః**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణి పథకానికి సంబంధించి....... సంబంధిత లబ్ధిదారులకు గొర్రెలను సరఫరా చేసేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఈ ఫథకానికి అమలు బాధ్యతను ప్రభుత్వం అప్పగించిన విషయం తెలిసిందే.... అయితే ఎక్కువగా గొర్రెలను ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు, అదే విధంగా గొర్రెలు ఎక్కడ అనుకూలంగా లభిస్తాయో తీసుకుని వచ్చి మంజురు అయిన లబ్ధిదారులకు సరఫరా చేయాల్సి ఉంటుంది.... ఈ నేపథ్యంలో 5లో...



### పాలనాధికారి తనకు న్యాయం చేయాలిః బాధితుడు రమేష్

తాను టెండర్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సకాలంలో రూ. 5వేలు షెడ్యూల్ ఫారమ్, రూ. 2లక్షలు ధరఖాస్తు అర్హత, సంబంధించిన డిడిలను తీయడం జరిగిందని, ధరఖాస్తు ఫారమ్ సకాలంలో అందజేయడంలో అధికారి నిర్లక్ష్యంతో టెండర్ అర్హతను కొల్పోయానని, ఈ విషయంపై పాలనాధికారి దృష్టిసారించి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

### నిర్లక్ష్యం జరిగిన మాట వాస్తవమేః జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు

గొర్రెల రవాణకు సంబంధించిన టెండర్ ఫారమ్‌లను అందజేయాల్సిన చివరి గడువు 12వ తేదీ వరకే ఉంది. కానీ సదరు ఉద్యోగి కొంత నిర్లక్ష్య వైఖరితో గడువు ముగిసిన కాని 13వ తేదీన ధరఖాస్తు ఫారమ్‌ను సదరు టెండర్ ధరఖాస్తు దారుడు రమేష్‌కు 13వ తేదీ ధరఖాస్తు ఫారమ్‌ను అందజేయడం అధికారి తప్పిదమేనని, దీనిపై శాఖ పరమైన చర్యలను అధికారిపై తీసుకుంటామని మనం ప్రతినిధితో..... తెలిపారు.

## శాస్త్రోక్తంగా నిత్య పూజలు

### స్వామివారి నిత్య రాబడి 27,65,776

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 15 (మనం న్యూస్ ):**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొన సాగాయి. స్వామివారి సన్నిధిలో శనివారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యా రాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయం లోని మూల మూర్ఖులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠ ణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచా మృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వ హించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేనుడికి తొలి పూజతో సుదర్శనరసింహ హోమం నిత్యతిరు కల్యాణ ములను ఆగమశాస్త్రం రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణా పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. కొండపైన శ్రీ శ్రీ పర్వత వర్ధినిరామ లింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత



గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి.

**స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..**

. శ్రీ స్వామివారిని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు తీర్థప్రసాదాన్ని అందించారు. కొండగట్టు ఈవో డిప్యూటీ కమిషనర్ టి. వెంకటేష్ దేవాదాయ శాఖ శ్రీ స్వామి వారిని కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 27,65,776వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## రోడ్ల ప్రమాదాల నివారణకు కృషి చేయాలిః ఎస్పీ



**సూర్యాపేట ఏప్రిల్ 15 మనం ప్రతినిధిః**
రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణకై పోలీసు సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం ఆశాఖ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రోడ్డు భద్రత పట్ల జిల్లా వ్యాప్తంగా మెరుగైన చర్యలను తీసుకుంటున్నామని, ప్రమాదాలలో మరణాలను త గ్గించడానికి నూతన పద్ధతులను, పటిష్టమైన చర్యలను అన్వేషించి ప్రమాదాలు జరగకుండా మరింతగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ప్రజ లు విధిగా అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమావళిని పాటించాలని కోరారు. ఏవరి చరవాణి పోయినట్లైతే ఇట్టట్చుజూ ఢ్షఙజీఇఝ్టు ఐఛ్టీఙ్టజ్టీడ ఖ్ఙఙ్టీట్ట్పట ఖీఙ్టుఞరు్ఝ(ఇఉఐఖ), రీరీరీ.ఛ్ఙజీట.జౌరీ.జీ వెబ్‌సైట్‌లో పిర్యాధు చేసుకోవాలని సూచించారు. పోయిన చరవాణి కంపెనీ, ఆ చరవాణి మోడల్, జీర్ఝ్ఙజీ నెంబర్, బిల్లు రశీదు, చరవాణి నెంబర్, జీ మెయిల్, పోలీస్ స్టేషన్ వివరాలను వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ నాగభూషణం, రవి, వెంకటేశ్వరరెడ్డి, సిఐలు సోమ్‌నారాయణ్‌సింగ్, రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## ఐకేపి ధాన్యం కొనుగోలు ప్రారంభం

**ఆత్మకూర్ఎస్ ఏప్రిల్ 15 మనం న్యూస్:** మండల పరిధిలోని నశింపేట గ్రామంలో వ్యాక్ సోసైటి ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రైతులు సకాలంలో ధాన్యం తీసుకువచ్చి



తాలు, తేమ వంటివి లేకుండా కల్లాల వద్దే ఎండబెట్టుకుని వచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముల్కలపల్లి రవి, ఎంపిటిసి మల్లయ్య, కన్నయ్య, నర్సింహరావు, నాగరాజు, మధు, హన్మయ్య, పాల్గోన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపడిఓ

**తిరుమలగిరి ఏప్రిల్ 15 మనం న్యూస్:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఓ ఉమేష్ శనివారం పరిశీలించారు. నూతనంగా చేపట్టిన పనుల వివరాలను ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక యాప్



ద్వారా కూలీల హాజరు విధానాన్ని పరిశీలించారు. అదే విధంగా షిప్ ఫౌండ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఆయనవెంట ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు, తదితరులు పాల్గోనారు.

## వాటర్ ఫిల్టర్ అందజేత

**తిరుమలగిరి ఏప్రిల్ 15 మనం న్యూస్:** మండల పరిధిలోని తొండ ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి గ్రామంలోని బాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యం ఎలక్ట్రానిక్ వాటర్ ఫ్రిడ్జిని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ



ప్రతినిధులు గొలుసుల పెద్దులు, వెంకన్న, మండల విద్యాధికారి శాంతయ్య, హెచ్ఎం ఆశోక్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు స్పందన, సైదులు, మురళి, అనిత, కూమారి, జానీబేగం తదితరులు పాల్గోన్నారు.

## భవననిర్మాణ కార్మిక సంఘం సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూల స్పందన

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 15 మనం న్యూస్:** సూర్యాపేట భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆ సంఘం అధ్యక్షుడు కుర్ర నరసయ్య యాదవ్ తెలిపారు. శనివారం మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించామని



తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి పలు వినతులను తీర్చుతానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, సంఘం సభ్యులు బొమ్మగాని వెంకన్న, ఇరుగుదిండ్ల అంజయ్య, శ్రీను, వీరస్వామి, గోవర్థన్, తదితరులు పాల్గోన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అప్రమత్తంగా ఉండాలి: అగ్నిమాపక అధికారి శ్రీనివాస్

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 15 మనం న్యూస్:** అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అగ్నిమాపక అధికారి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలో వారోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన



కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏదైన అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వెంటనే 101కి ఫోన్ చేయాలని సూచించారు. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కొల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి జోహర్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలను చైతన్యం చేసి, కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లింగయ్య, శ్రీనివాసరావు, యూకూబ్, సత్యనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్15(మనం న్యూస్):** రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కుంభం ఉషారాణినాగరాజు, పీరమ్మ, లోడంగి నాగరాజు, కొప్పుల సోమిరెడ్డి, బొమ్మరబోయిన రాంమ్మూర్తి, కోట్మర్తి మల్లయ్య, పొన్న హరిప్రసాద్, గట్టిగొర్ల లింగమల్లు, పెద్ది శ్రీనివాస్, కుంభం



సోమయ్య, కుంభం నాగరాజు, ఆజాద్, వార్డు సభ్యులు చింతల దీపకసురేష్, గోగుల మమతరామ్మూర్తి, భద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఉచిత శిక్షణ క్రీడాకారుల ఎంపిక ప్రారంభం

**తిరుమలగిరి, ఏప్రిల్15(మనం న్యూస్):** మండలంలోని తొండ గ్రామ ఉన్నత పాఠశాలలో ఎన్‌విడి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన వేసవి ఉచిత శిక్షణ క్రీడాకారుల ఎంపిక ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, ఎస్ఐ శివకుమార్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. క్రీడా ప్రతిభ కనబరించిన వారు రేపటి దేశానికి గొప్ప ప్రతిష్ఠ తీసుకొస్తారని చెప్పారు. క్రీడలు శారీక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెప్పారు. విద్యత్ పాటు క్రీడాల్లో కూడా రాణించాలని చెప్పారు. కోచ్ నవీన్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎన్‌విడి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఇస్లావత్ నవీన్, ఉనత్న పాఠశాల



ప్రధానోపాధ్యాయులు రుబీనా, వాసుదేవమూర్తి, సైదులు, రహీం, వెంకన్న, విద్యార్థిని విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలి

**గరిడేపల్లి,ఏప్రిల్15,మనంన్యూస్:** గర్భిణీలు, బాలింతలు ఫోషకాహార లోపం రాకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో సర్పంచ్ లగిశెట్టి నాగజ్యోతి అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రక్తహీనతతో ఇబ్బంది పడకుండా ఐరన్ టాబ్లెట్స్ క్రమం తప్పకుండా తీసుకోవాలని, ప్రతినెల ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్స్‌తో పరీక్షలు చేయించుకోవడం, నిత్యం అందుబాటులో ఉండే ఏఎన్ఎం, అంగన్‌వాడి టీచర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోషన్



అభియాన్ హుజూర్‌నగర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్‌వాడి టీచర్ గుర్వమ్మ, గ్రామపెద్దలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వస్తున్న ధాన్యం

**తిరుమలగిరి, ఏప్రిల్15(మనం న్యూస్):** తిరుమలగిరి మార్కెట్‌కు శనివారం అత్యధికంగా ధాన్యం 29889 బస్తాలు ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. ఆర్ఎంఆర్ క్వింటాలకు కనిష్ఠ ధర రూ. 1960/-లు గరిష్ఠ ధర రూ. 2059/-లు ఐఆర్ 64రకం క్వింటాకు కనిష్ఠ ధర రూ. 1646/- గరిష్ఠ ధర రూ. 1709లు ధరపలికింది.



## రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ చేయాలి

**గరిడేపల్లి,ఏప్రిల్15,మనంన్యూస్:** తెరాస గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన లక్ష రూపాయల ఋణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావించి దేశంలో నేటికి 88సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండాలను ఎగురవేసి, రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు పంటకు అయ్యే ఖర్చుకు 50శాతం కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని, కమిషన్ సూచించిందని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత 2014,2019 ఎన్నికల్లో డా. స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానం చేయడం జరిగింది. నేటికి వాగ్దాన అమలు చేయబోగా పనికిరాని ఒక అప్పడవిట్ ధాఖలు చేసి బీజేపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని విమర్శించారు.



పంటలకు మద్దతు ధరను చట్టబద్దం చేయాలని డిమాండ్ చేశారు. కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి రుణ సౌకర్యం కల్పించి, రైతుబంధు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, పంగ సైదులు, వీరస్వామి, కోటయ్య, ఫీర్‌సాహెబ్, సోమయ్య, ఎదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



**పాలకీడు, ఏప్రిల్ 15, మనం న్యూస్:** గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని టీపీఎస్ఎప్ స్టేట్ కమిటీ పిలుపుమేరకు శనివారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో వెంకటచారికి సమ్మె నోటీస్ అందజేశారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధిపనిలో పంచాయితీ కార్యదర్శుల సేవలు ఉన్నాయని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రోభియేషన్ కాలం 4సంవత్సరాలు పూర్తి అయినందున తక్షణమే ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని,రెగ్యులర్ చేయని పక్షంలో ఈనెల 28 నుండి సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నరేందర్,వినయ్, రవిచంద్ర, అనూష, బ్రహ్మాచారి, నాగుల్‌మీరా, జిలానీ పాల్గొన్నారు.

## మాలలు రాజకీయంగా ఎదగాలి

### – జాతీయ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 15, మనం న్యూస్:** మాలలు రాజకీయంగా ఎదగాలని జాతీయ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య అన్నారు. మాల మహానాడు రాష్ట్ర మహిళ కార్యదర్శి చప్పిడి సావిత్రి ఆధ్వర్యంలో డా. బీఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శనివారం చెన్నయ్యను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో మాలలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, మాలల హక్కులకై, ఐక్యతకై , ప్రభుత్వ సంక్షేమపథకాలలో ప్రత్యేక కేటాయింపులకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవాల సంఘం చైర్మన్ జంగాల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నెం శీధర్, నల్గొండ మాలమహానాడు అధ్యక్షులు బాబు, పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,ఏప్రిల్15,మనంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురం కాలనీకి చెందిన గర్భిణీ మహిళకు ఏ నెగిటీవ్ రక్తం అత్యవసరం కాగా శనివారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపరళ్ళ వంశీ, పార సాయి, పిల్లి శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ లింగగిరి గ్రామానికి చెందిన పల్లె అనీల్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏ నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు అనీల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## ఆటోను ఢీ కొట్టిన లారీ

### – ఒకరు మృతి, 14 మందికి గాయాలు

**హుజూర్‌నగర్,ఏప్రిల్15,మనంన్యూస్:** పట్టణంలోని లింగగిరి రోడ్డులో శనివార ం ఉదయం ఆగి ఉన్న ఆటోను లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందగా, 14మందికి గాయాలు అయినాయి. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు హుజూర్‌న గర్ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ మెస్త్రీ వద్ద పనిచేస్తున్న హమాలీ కూలీలు ఉదయం టీఎస్ 29 టీబీ 4648 నెంబర్ గల ట్రాలీ ఆటోలో రామలక్ష్మీపురం వెళ్ళేందుకు ఆటో ఎక్కుతుండగా వెనుక నుండి వస్తున్న టీఎస్ 07 టీఎఫ్ 8139నెంబర్ గల లారీ వేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఒక వ్యక్తి మృతి చెందగా 14మందికి తీవ్ర గాయాలు అయినాయి. మృతుడు బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కేసీఆర్‌తోనే అభివృద్ధి: బీఆర్ఎస్



**చింతపల్లి ఏప్రియల్ 15(మనం న్యూస్):** సీఎం కేసీఆర్‌తోనే రాష్టం అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల రాములు గౌడ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయిసుమంగళీ గార్డెన్స్‌లో శనివారంనిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి పోలేపల్లిరాంనగర్, మాల్, గొడుకొండ్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాములు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి ఘనసన్మానం చేశారు.

# కాంగ్రెస్–భాజపాకు ఓట్లు అడుగు హక్కు లేదు

### – చింతపల్లి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ధ్వజం



**చింతపల్లి ఏప్రియల్ 15(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్–భాజపాలకు ఓట్లు అడుగు అవకాశం లేదని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేద్రంలోని సాయిసుమంగళీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి తరలివెళ్లి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తూ...ప్రజలకు తగిన మౌళిక వసతి సౌకర్యాల కల్పన కోసం పని చేస్తున్నామన్నారు. డిండి, ఎత్తి పోతల ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇటీవల్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు ప్రవీణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, రై తు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అండేకార్ ఆశోక్, మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాష, మహిళ అధ్యక్షురాలు సుమతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్, బీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్‌గౌడ్, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పూల యాదయ్య, ఎండి.ఖాలేద్, పాల్గొన్నారు.

## పెరుమాళ్ళ వినోద్ కుమార్‌కు దళిత రత్న అవార్డు



**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 సాయంత్రం రవీంద్రభారతిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన పెరుమళ్ళ వినోద్ కుమార్ అంబేద్కర్ జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ మరియు ఉపాధ్యక్షులు బోలుమాల శ్యామ్ కుమార్ మరియు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి గారి చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకోవడం జరిగింది.అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నేను చేసిన ప్రజా సేవలకు గాను ఈ అవార్డు రావడం సంతోషం కలిగించిందని మరియు ఈ అవార్డు ద్వారా నాకు ఇంకా సమాజంలో బాధ్యత పెరిగిందన్నారు. తనకు ఈ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన మాల మహానాడు నాయకులకు మరియు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పెరుమాళ్ళ వినోద్ కుమార్ ను దళిత నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రాజు కుమార్ రాష్ట్ర మాల మహానాడు మహిళా అధ్యక్షులు నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ మరియు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, భోగరి,రాంబాబు,కమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా గొప్ప దానం రక్తదానం : ఎంబీఎం ట్రస్ట్



**కోదాడ, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం ఈ రక్తదానం వలన ఒకరి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని మాతంగి బాయమ్మ మెమోరియల్ (ఎంబిఎం) బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు. కోదాడ పట్టణం లోని అర్చన నర్సింగ్ హోమ్ (శశి కుమారి) హాస్పిటల్ లో మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన పేరుపంగు దేవకరణ కి అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలపడంతో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులైన కోదాడకు చెందిన నూకపంగు గోపాలకృష్ణ వారికి బ్లడ్ ఇచ్చినారు.మన అమ్మ హాస్పిటల్ హుజూర్ నగర్ లో ట్రీట్మెంట్ పొందుతున్న ఏ ఎల్లమ్మకు అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం పడటంతో కోదాడకు చెందిన అక్కిరాజు రజనీకాంత్, బూర శ్రీకాంత్ లు రెండు యూనిట్లు బ్లడ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంబిఎం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఎంబీఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు పేదవారికి రక్తం అందించడంలో ఎంతో సహాయకారిగా ఉంటుందని తెలిపారు.ఈ రక్తాన్ని డైరెక్ట్ గా పేషెంట్ కి అందించడం జరుగు తుందని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం గ్రూప్ సభ్యులు రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,మాతంగి సురేష్ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, ఏప్రిల్ 15,(మనం న్యూస్):** మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు బట్టల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ.....సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన తెలిపారు.వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కింది అని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను అమలుపరుస్తున్నది తెలిపారు.పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్,జెడ్పిటిసి మాద ధనలక్ష్మి,బీఆర్ఎస్ నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందచేత



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని దంతూర్ గ్రామానికి చెందిన గోరుగంటి చిన్న శంకర్ కి భోనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల సత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి పెద్ద చెరువుపై రాజకీయాలు చేయొద్దు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు అభివృద్ధికి కోసం మరియు ముఖ్యంగా చెరువు కూడిక చేయడం వలన నీటి సామర్థ్యం పెరుగుతుంది దీని వలన రైతులకు మరియు ముదిరాజులకు ఎంతో లాభం కూర్చుందని ఇట్టి విషయంలో రాజకీయ నాయకులు తలదూర్చొద్దని దయచేసి రాజకీయ పార్టీలు అర్థం చేసుకుని చెరువు క్రింది రైతులు మరియు మత్స్య కార్మికుల కు సహకరించాల్సిందిగా ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలోపోతగల్ల దానయ్య, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మెరుగు జన్నయ్య, వంగూరు పెంటయ్య, దొడ్డమోని ప్రభాకర్, పెద్దల చక్రపాణి, మోటే రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (మనం న్యూస్):** మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన తప్పటి ఉమేష్ (24) శనివారం మధ్యాహ్నం సమయంలో బట్టుగూడెం నుండి పెద్దిరావుపల్లి గ్రామానికి మధ్యలో ఉన్న బ్రిడ్జి డివైడర్ కి ద్విచక్ర వాహనము అదుపుతప్పి గుద్దుకోవడంతో పక్కనున్న మిషన్ భగీరథ పైపు లైన్ పై పడి తలకు తీవ్ర గాయం కావడంతో అది గమనించిన స్థానికులు పోలీసులకు మరియు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో ఉమేష్ ని అంబులెన్స్ లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందడం జరిగింది కాగా మృతుడు ఉమేష్ తండ్రి నర్సింహకు ముగ్గురు బిడ్డలు ఒక కొడుకు ఉమేష్ వృత్తి రీత్యా ఎలక్ట్రిషన్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు స్థానిక ఎస్సై సైదిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## సీఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఏప్రిల్ 15,(మనం న్యూస్):** సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు నకిరేకల్ పట్టణానికి చెందిన మిర్యాల సత్తమ్మ కి 2 లక్షల రూపాయలు మరియు నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన అబ్బగొని శైలజ కి 2 లక్షల 50 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అత్యవసర సమయాల్లో కార్పొరేట్ వైద్యం చేయించుకున్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**గుండాల, ఏప్రిల్ 15 (మనం న్యూస్)** : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత డి సిసిబి చైర్మన్ బొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో శనివారం రోజున బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్లు నిర్మల రవి స్వప్న వెంకటేష్ వార్డ్ మెంబర్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు గూడా మధుసూదన్ గౌడ్ తో పాటు సుమారు 300 మంది బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ గడ్డమీద పండరి మొగులాల్ కాసం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

### – 15 రోజుల తర్వాత నిరవధిక సమ్మె చేస్తాం



**మునుగోడు, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం మునుగోడు మండల పరిధిలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, ఎంపీడీవో జానయ్య, ఎంపిఓ సుమలత రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో పంచాయతీ కార్యదర్శుల సేవలు ఉన్నాయని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషియన్ కాలం నాలుగు సంవత్సరాల పూర్తయినందున తక్షణమే ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి కార్యదర్శి క్రియాశీలకంగా పనిచేశామని అన్నారు. గ్రామాలకు జాతీయస్థాయిలో అవార్డు రావడం లో ముఖ్య భూమిక పోషించామని తెలిపారు. అలాగే అర్హులైన సీనియర్లకు ప్రమోషన్ కల్పించాలని, మరణించిన జూనియర్ పంచాయతీ కుటుంబ సభ్యులకు కారణ్య నియమకాలు చేపట్టాలని వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 15 రోజుల నోటీస్ వ్యవధిలో నిరవధిక సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దళిత యువరత్న అవార్డు గ్రహీత కూరెళ్ళ పరమేష్‌కు ఘన సన్మానం



**మోత్కూర్, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ రాష్ట్ర స్థాయి ఉత్సవాల కమిటీలో భాగంగా ఉత్తమ సంఘసేవకర్తగా దళిత యువరత్న అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా కూరెళ్ల పరమేష్ కు శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ని వై జె ఫంక్షన్ హాల్లో మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ ,బీ ఆర్ ఎస్ నాయకులు పరమేష్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కూర్లేళ్ల పరమేష్ మాట్లాడుతూ తనకు దళిత యువ రత్న అవార్డు రావడం మరింత బాధ్యత పెంచిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం లో దళితులకు పెద్ద పీట వేస్తున్నారని, రానున్న రోజుల్లో నా వంతు గా సేవలందిస్తానని అన్నారు.. తన సేవలను గుర్తించి అవార్డును అందించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికార ప్రతినిధి మెంట నగేష్ గాంధీనగర్ కాలనీ వాసులు కూరెళ్ల యాకస్వామి , కూరెళ్ళ రవి , మెంట రమేష్ , సీనియర్ నాయకులు నకిరేకంటి శ్రీను , సీనియర్ నాయకులు చిప్పలపల్లి నరేందర్, బోడ బాబురావు , మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు కూరెళ్ల ఇంద్ర శేఖర్, మున్సిపాలిటీ యూత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ 12వ వార్డ్ అధ్యక్షులు కూరెళ్ళ సైదులు, 12వ వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము సైదులు, కూరెల్ల రాజశేఖర్, దాసరి నవీన్, కూరెళ్ల నరేష్, కూరెళ్ల మహేష్, కూరెళ్ళ ప్రభు, మెంట రాజు, కూరెళ్ళ శ్రీశైలం, మెంట శ్రీశైలం, కూరెళ్ళ కిషోర్, కూరెళ్ల నగేష్, మెంట పరుశురాం, మెంట రాజు, కూరెళ్ళ ప్రవీణ్, కూరెళ్ళ వెంకటేష్, కూర్లేళ్ల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న బుర్ర శ్రీనివాస్ గౌడ్

**మోత్కూర్, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** గ్రామీణా ప్రాంత ప్రయాణికులకు ,విద్యార్థులకు రవాణా మార్గం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ ను బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.శనివారం నాడు మోత్కూరు కు వచ్చిన డిపో మేనేజర్ కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .గతంలో (దాదాపు ) 20ఏళ్ల క్రితం యాదగిరిగుట్ట డిపో బస్సు హైదరాబాద్ నుండి బయలుదేరి మోత్కూరు వచ్చి వయా తుర్కలషాపురం మీదుగా దేవరుప్పుల వరకు ఉదయం, సాయంత్రం సమయంలో ఉండేదని, ప్రస్తుతం ఆ బస్సు లేకపోవడం వల్ల ప్రయాణికులు,విద్యార్థులు యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వాహనాలు ఆశ్రయిస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు.10 కి.మీ.దూరంలో ఉన్న పెద్దపడిశాల గ్రామానికి వెళ్ళాలంటే ప్రైవేట్ వాహనాలలో 40 రూ... చార్జీల వసూలు చేస్తున్నారని తద్వారా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అదే విధంగా ఇదే పరిస్థితి (దాదాపు 20ఏళ్ళు) జామచెట్లభావి, కొండాపురం మీదుగా ఆలేరుకు బస్సు ఉదయం ,సాయంత్రం సమయంలో బస్సు నడిచేదన్నారు. టెక్నాలజీ లేనప్పుడే పల్లెలకు రవాణా సౌకర్యం ఉండేదని...ప్రస్తుతం టెక్నాలజీ ఉండి ఆర్టీసీ లాభాల బాటలో ఉండి పల్లెలకు రవాణా సౌకర్యం కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.ఆయా రూట్ లలో బస్సులు కల్పించినట్లతే తుర్కలషాపురం , పెద్దపడిశాల ,వస్తాకొండూరు, బండకొత్తపల్లి జామచెట్ల బావి , కొండాపురం గ్రామాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని చెప్పారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని ఆర్టీసీనే సురక్షితమని ఆర్టీసీ అధికారులు పల్లెలకు వెళ్లి ప్రచారం చేస్తున్నారని అందుకునుగుణంగా గ్రామాలకు ఇప్పటివరకు వెళ్ళని బస్సులను గుర్తించడంతో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ 'ను బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఈ రూట్ పరిశీలించి బస్సులను వేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# గుండాల బిఆర్ఎస్‌కు గుండెకాయ లాంటిది

## సుద్దాల గ్రామం నుండి 300 మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

## డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 15 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలోని 20 గ్రామాలకు గాను 15 గ్రామాల కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారని మిగిలిన 5 గ్రామాలలో మరి కొద్ది రోజుల్లో నాలుగు గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని గుండాల మండలం బిఆర్ఎస్ పార్టీకి గుండెకాయ లాగా మారిందని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆయన నివాసంలో సుద్దాల గ్రామంలోని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్, బిజెపిల పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కొత్త పాత కలయికతో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గుండాల మండలంలో కాంగ్రెస్ బిజెపి ఉనికి కోల్పోయిందని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50 వేల ఓట్ల పైచిలుకుతో గెలిపే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 3వ వార్డు మెంబర్ శ్రీమతి నిర్మల రవి, 8వ వార్డు మెంబర్ శ్రీమతి స్వప్న వెంకటేష్, 4వ వార్డు మెంబర్ మరియు కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి, బీసీ సంఘం మండల అధ్యక్షులు గూడ మధుసూదన్, కాంగ్రెస్ పార్టీని వీడి యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బీసీ సంఘం మండల అధ్యక్షుడు గూడ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎర్ర నిర్మల రవి కొనపాక స్వప్న వెంకటేష్ గూడ మధుసూదన్ మలిపెద్ది శ్రీధర్ రెడ్డి మలిపెద్ది విజయ ఆడం జనార్దన్ రెడ్డి ఆడం లక్ష్మి యామ గాని ఎల్లయ్య యామ గాని జయమ్మ బత్తిని బిక్షపతి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ , ఎండి ఖలీల్ సంఘి వేణుగోపాల్ యాదవ్ ఎంపీపీ తాంద్ర అమరావతి శోభన్ బాబు గడ్డమీది పాండుగౌడ్ రైతుబంధు సమితి కన్వీనర్ మూలగాని శ్రీనివాస్ సర్పంచ కూడా ఉపేంద్ర రవి గౌడ్ మిర్యాల కుమార్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి జెడ్పిటిసి గోలుకొండ రాములు మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి దళిత నాయకులు బద్దుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల

**నకిరేకల్, ఏప్రిల్ 15,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# తప్పిదం...ఎవరిది.....!

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాల నుండి గొర్రెలను రవాణ చేసుకునేందుకు ప్రభుత్వం ఇటీవల ట్రాన్స్ పోర్ట్ టెండర్‌ను ప్రకటించింది...... అయితే టెండర్ దక్కించుకునేందుకు గుత్తేదారులకు పశు సంవర్ధక శాఖ నుండి టెండర్ ఫామ్‌లను అందుబాటులో ఉంచి, ఈ నెల 12వ తేదీ వరకు టెండర్‌ను దఖాలు చేసుకునేందుకు అవకాశం కల్పించింది... తిరిగి 13వ తేదీన డిడిలతో పాటు టెండర్ ఫారమ్‌లను అందించాలని సూచించింది.... ఇందులో భాగంగా టెండర్ దఖాలు చేసేందుకు దామెర్ల రమేష్ కేవిఆర్ ట్రాన్స్‌పోర్టు పేరిట ఈ నెల 10వ తేదీన డిడిలను తీసి సదరు అధికారికి అందజేయాల్సి ఉండగా ఆశాఖకు సంబంధించిన అధికారి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో 13వ తేదీన కార్యలయానికి మద్యాహ్నామే వచ్చి టెండర్ ఫారమ్‌లను తీసుకుని, డిడిలతో జతపరిచి అందజేశారు. ఇదే నేపథ్యంలో అక్కడికి వచ్చిన మరో కాంట్రాక్టర్ 13వ తేదీన అప్లికేషన్‌ను ఎలా తీసుకుంటారంటు సదరు అధికారిని నిలదీశారు. దీంతో చేసేది ఏమిలేక టెండర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి ఫారమ్‌ను తిరస్కరించడం జరిగింది...... ఇక్కడే అర్థం కాని విషయం ఏమిటంటే 10వ తేదీన డిడి తీసిన ధరఖాస్తు అభ్యర్థి రమేష్‌ను రెండు రోజుల పాటు కార్యాలయంలో సిబ్బంది జిల్లా అధికారి అందుబాటు లేదని చెప్పి సదరు ఏడి స్థాయి అధికారి దాటవేసే దోరణిని అవలంభించార ని బాధితుడు ఆరోపించాడు...... మరల 13వ తేదీ ఉదయం చివరి గడువు ముగిసిన, తనకు ధరఖాస్తు ఫారమ్‌ను అందజేసి సదరు జిల్లా అధికారి స్టాంప్ సంతకం చేసి టెండర్ వేసుకోవచ్చునని మొదటగా తెలిపి ధరఖాస్తు తీసుకున్నారు..... ఇంతలోనే పాత కాంట్రాక్టర్ ఒకరు వచ్చి అధికారి చెవిలో ఏమి ఊదాడో తెలియదుకానీ.... తన ఫారమ్‌ను వెంటనే తిరస్కరించాడని బాధితుడు లబోదిబోమన్నాడు..... ఒక వేళ గడువు తేదీ ముగిస్తే తనకు ఎందుకు 13తేదీ ఫారమ్‌ను ఇచ్చారో, తన ఫారమ్‌లో కార్యాలయ స్టాంప్‌తో సంతకం చేసి ఇచ్చారో సమాధానం చెప్పమంటే మాత్రం అధికారులు నోరు మెదపడంలేదని, ఆవేదన వ్యక్తం చేశాడు..... ఇదంతా చూస్తుంటే గతంలో ఉన్న కాంట్రక్టరే మళ్లీ టెండర్‌ను దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో అధికారులను తనవైపుకు తిప్పుకున్నాడని ఆరోపించాడు..... ఇదేమని ఆ శాఖ జిల్లా ఉన్నత అధికారిని ప్రశ్నిస్తే..... నీకు ఫారమ్ అందజేసిన వ్యక్తి పోరపాటు వలన ఇదంతా జరిగిందని చెప్పడం గమనార్హం.... 13వ తేది ఫామ్‌ను అందజేసిన అధికారి నిర్లక్ష్యం వలనే తాను టెండర్‌ను దాఖలు చేసే గడువును కొల్పోయానని ఆవేదన వ్యక్తం చేశాడు... ఇదంతా సదరు పాత కాంట్రాక్టర్ కనుసన్నల్లో అధికారులు ఇదంతా చేశారని బాధితుడు ఆరోపిస్తున్నాడు..... 18వేల యూనిట్లకు సంబంధించి ఒక్కో యూనిట్‌కు 21 గొర్రెలు, ఒక్క గొర్రెకు రూ. 6000, మొత్తం రూ. 1.80 కోట్లు ప్రభుత్వంకు సంబంధించిన టెండర్ విషయంలో అధికారులు ఇలా వ్యవహరించే తీరును చూస్తే విధుల పట్ల వారి వైఖరీ ఎంటో ఇట్టే అర్థం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైన ఒక అధికారి నిర్లక్ష్యపు వైఖరితో సకాలంలో డిడి తీసిన అప్లికేషన్ ఫామ్ అందజేసే విషయంలో సదరు అధికారి ఇలా చేయడంపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు.....

# అదనపు గొర్రెల పంపిణీ కోసం లబ్ధిదారులు తమ వాటా ధనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

## – అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**భువనగిరి, ఏప్రిల్ 15 (మనం న్యూస్ ):** రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం లబ్ధిదారులు తమ వాటా ధనం చెల్లించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు సూచించారు.శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గొర్రెల కొనుగోలుకు సంబంధించి ఏర్పాటు చేసిన మండల టీముల అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి మండల టీములో మండల స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ ఉంటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణీకి సంబంధించి 15,390 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో ఇప్పటివరకు 1509 మంది ఆన్లైన్ ద్వారా తమ వాటా ధనాన్ని చెల్లించడం జరిగిందని, మిగతా వారి నుండి కూడా వాటా ధనం చెల్లించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే సోమవారం నుండి రైతు వేదికలలో లబ్ధిదారులకు వాటా ధనంపై, గొర్రెల సంరక్షణ పట్ల, ఇన్సూరెన్స్ తదితర అంశాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. లబ్ధిదారునికి తన వాటా ధనం కింద 43,750 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని, తద్వారా ఒక యూనిట్ కింద 21 గొర్రెలను అందించడం జరుగుతుందని తెలిపారు. గొర్రెల యూనిట్ పంపిణీ లబ్దిదారులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మొదలైన సర్టిఫికెట్స్ లను దరఖాస్తుతో పాటు తీసుకోవాలన్నారు. అనంతపురం , కృష్ణా, కర్ణాటకలోని బెల్గాం, మహారాష్ట్రలోని చంద్రాపూర్ ప్రాంతాలలో గొర్రెల కొనుగోలు జరుగుతుందని, మండల స్పెషల్ ఆఫీసర్ తన వెంట కొనుగోలుదారుని తీసుకుని వెళ్తారని తెలిపారు. లబ్ధిదారునికి గొర్రెల యూనిట్లు అందించే సమయంలో 100 కిలోల దాణా, 500 రూపాయల విలువ గల మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గొర్రెల షెడ్డు ఏర్పాటు చేసుకోవడానికి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గొర్రెల రవాణాకు సంబంధించిన సీల్ టెండర్లు ఈనెల 18వ తేదీన ఓపెన్ చేసి ట్రాన్స్ పోర్టు వారిని ఎంపిక చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, సహాయ సంచాలకులు డాక్టర్ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తాస్కానిగూడం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)



ప్రకారం గ్రామానికి చెందిన అబ్బనబోయిన శివ అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమించాడు. దాంతో యువతి కుటుంబ సభ్యులు నల్లగొండ జిల్లా కేంద్రంలోని షీ టీం పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కౌన్సిలింగ్ పేరిట పిలిచి విపరీతంగా కొట్టారని దీనితో మనస్తాపం చెందిన శివ మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు నల్లగొడలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యంకోసం హైద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నాం శివ మృతిచెందాడు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు శనివారం సాయంత్రం మృతుని స్వగ్రామమైన తాస్కానిగూడెం గ్రామానికి భారీ బందోబస్తు నడుమ మృతదేహాన్ని తీసుకువచ్చారు. మృతదేహాన్ని మృతుని ఇంటికి చేర్చే క్రమంలో గ్రామస్తులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కోపోద్రిక్తులైన గ్రామస్తులు మృతదేహాన్ని యువతి ఇంట్లో పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మృతుని చావుకు కారణమైన షి టీం సీఐ ని సస్పెండ్ చేసి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించేది లేదని గ్రామస్తులు తెలిపారు. కాగా గ్రామంలో పరిస్థితిని పర్యవేక్షించేందుకు నల్లగొండ డీఎస్పీ నర్సింహా రెడ్డి గ్రామానికి చేరుకున్నారు.

# ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ

**గుండాల, ఏప్రిల్ 15 (మనం న్యూస్) :** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం రోజున ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాంద్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ తాసిల్దార్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# అధికార పార్టీ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను నమ్మకండి

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుంది టిఆర్ఎస్ నేతలవి కల్లబొల్లి కబుర్లు కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు – వారి బెదిరింపులకు భయపడేది లేదు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14(మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో..కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర,శనివారం నాడు 10 వ రోజు ఊట్లపల్లి, ఎర్రావులపాడు, కాల్వపల్లి తండా, కాల్వపల్లి గ్రామాల మీదగా యాద్గరి పల్లి గ్రామానికి కొనసాగింది..!!! యాద్గరిపల్లి గ్రామం లో జరిగిన పాదయాత్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల మంగళహారతులు కోలాటాల మధ్యన బ్రహ్మాండంగా కొనసాగింది..యాద్గరిపల్లి గ్రామంలో పాదయాత్ర జరిగింది. హాజరైన ప్రజలను ఉద్దేశించి బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనే అధికార పార్టీ వారు కాపీ కొడుతున్నారు..బి ఎల్ ఆర్ బ్రదర్స్ అంటేనే భయపడుతున్న వారు, ఈ మధ్యన తూ..తూ.. మంత్రంగా ప్రజా ప్రతినిధులకు పనులు మంజూరు చేస్తున్నారన్నారు ఇంతకు ముందు ప్రజాప్రతినిధులు అంటే కనీస మర్యాద ఇవ్వని వారు, ఎన్నికల ముందు చేస్తున్న జిమ్మిక్కులను గ్రహించండి అని అన్నారు.రాజశేఖర్ రెడ్డి హయాం లో ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అమలుపరిచారు..!!గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి మాయ మాటలు చెబుతూ..రైతు బంధు మాత్రమే ఇచ్చి..రైతు రుణమాఫీ, రైతులకు సబ్సిడీలు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు బ్రిటిషోడు, నైజాం నవాబు లాగా నిరంకుశత్వంగా కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు బనాయించి బెదిరిస్తున్నారన్నారు నీ ఉడత ఊపులకు బెదిరిపోమని, కాంగ్రెస్ కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .అధికార పార్టీ ఆగడాలకు ముగింపు పలికి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం స్థాపించడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోలోజు నర్సింహ చారి, యాదగిరి , చంద్రమౌళి. సర్పంచులు, ఎంపీటీసీ లు , జడ్పీటీసీ లు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి: చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, ఏప్రిల్ 15(మనం న్యూస్):** చిట్యాల మండలం, తాళ్ల వెల్లంల గ్రామ ఫీడర్ ఛానల్ పెద్ద చెరువు నుండి, మునుగోడు మండలం, ఊకోండి గ్రామ వెంకటేశ్వర చెరువులోకి 15 ఏళ్ల క్రితం తీసిన కాలువలో భాగంగా దాదాపు 30 మంది రైతుల కు చెందిన దాదాపు సుమారుగా ఎనిమిది ఎకరాల పట్టా భూములు కోల్పోయారు. ఫీడర్ ఛానల్ ద్వారా తీసిన కాలువలో భాగంగా నేటికీ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా గత ప్రభుత్వాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న నేటికీ భూములు కోల్పోయిన రైతాంగానికి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.వెంటనే ఫీడర్ ఛానల్ కాల్వ ద్వారా భూములు కోల్పోయిన రైతాంగానికి, మరియు కిస్టాపురం చెరువు నుండి తాళ్ల వెల్లంల చెరువులోకి తీసిన కాలువలో భాగంగా భూములు కోల్పోయిన రైతాంగానికి సంబంధిత అధికారులు సర్వే చేయించి మార్కెట్ ధర ప్రకారం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# మొరిపిరాల లో డా.బీ ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు

**ఆత్మకూర్ (ఎం), ఏప్రిల్ 15 (మనం న్యూస్):** నవ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,సమ సమాజ దార్శనికుడు బాబా సాహెబ్ డా.బీ ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మొరిపిరాల గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి శుక్రవారం రాత్రి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎం ఎస్ పి, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి స్వామి మాదిగ, యువజన సంఘం నాయకులు ముద్దసాని శ్రీనివాస్ గౌడ్, ఇంద్రపల్లి మహేష్ బైండ్ల,ఎస్ఎంసి చైర్మన్ దేవళ్ళ శ్రీధర్,గ్రామ నాయకులు ముప్పిడి వెంకటేష్ మాదిగ,గంగారాం సాయి కుమార్ మాదిగ,సుర్వంగ రాజు మాదిగ,ముప్పిడి అఖిల్ మాదిగ,ముప్పిడి అనిల్ మాదిగ,ముప్పిడి శ్రీకాంత్ మాదిగ,ముప్పిడి బాల కృష్ణ మాదిగ,ముప్పిడి వర్ధన్ మాదిగ,ముప్పిడి రాజు మాదిగ,ముప్పిడి వినోద్ మాదిగ,ముప్పిడి మని కుమార్ మాదిగ ,బండారి చింటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ స్థిరాచర ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత సర్పంచిదే :సిపిఎం



**వలిగొండ, ఏప్రిల్ 15 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ ప్రజల స్థిర చర ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత గ్రామ సర్పంచి దేనని ఆ బాధ్యత మరిచి తనకు సంబంధం లేదనే మాట సమంజసంగా లేదని సిపిఎం పట్టణ కమిటీ హితువు పలికారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ మాట్లాడుతూ వెంచర్లో గ్రామపంచాయతీకి వదిలిన స్థలం 1104గజాలు ఒకచోట 549 మరొకచోట 223 . 175.80..ఖాళీ స్థలాలు 20 16 నుండి 20 18 వరకు ఖాళీ స్థలం ఖాళీ స్థలంగానే ఉందన్నారు. ప్రస్తుత సర్పంచ్ పదవీ ప్రమాణ స్వీకారం చేశాక 10 నెలల కాలానికే ఆ వెంచర్లో 2019 డిసెంబర్ నెలలోనే వెంచర్ యజమాని ఖాళీ స్థలం అమ్మడం మొదలు పెట్టినట్లు తెలిపారు. సంబంధిత విషయాన్ని స్థానిక సర్పంచ్ తెలుసుకొని 20 21 సంవత్సరంలోనే అప్పటి పంచాయతీ కార్యదర్శి క్లర్కు సిబ్బంది డోజర్ సహాయంతో సర్పంచ్ ఆదేశాలతో రిజిస్ట్రేషన్ చేసిన స్థలాన్ని చదును చేసిన విషయం సర్పంచ్ కి తెలవదా అని ప్రశ్నించారు. చదును చేసిన స్థలానికి ఫోటోతో సహా దిన పత్రికలలో ప్రచురణ చేయించడం నిజం కాద అని అడిగారు. ఆ సమయంలోనే సంబంధిత వెంచర్ యజమానిని పిలిపించి ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలం కాలయాపన ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. 2018 కి ముందు జరిగిన సంఘటనలు తనకు సంబంధం లేదని పత్రిక ముఖంగా చెప్పడం ప్రజల సమస్యలు పట్టించుకోకపోగా తప్పించుకోవడమే అన్నారు. పార్టీలు ప్రజలు పత్రికలు చేసి ఆరోపణలు నిజ నిజాలు సమీక్ష చేసి ప్రజలకు న్యాయం చేయాలి తప్ప సంబంధం లేదు అనడం ఎంతవరకు సమంజసమో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఖాళీ స్థలం గ్రామ పంచాయతీకి అప్పచెప్పి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 15(మనం న్యూస్)** మండల పరిధిలో ఇందుగుల గ్రామంలో ఐకెపి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా నల్లగొండ శాసనసభ్యులు 'కంచర్ల.భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మాడ్గులపల్లి మండల ఎంపిపి పోకల.శ్రీవిద్యారాజు, ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల ్కఅఇఖీ ఛైర్మెన్ జేరిపోతుల.రాములుగౌడ్ ్కఅఇఖీ డైరెక్టర్ శేఖర్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఇ.ఉ.్ఙసైదులు, అ.ఉ.దైవా , గ్రామ సర్పంచ్ యర్ర.కన్నయ్య, మాడ్గులపల్లి మండల ఇందుగుల బిఆర్ఎస్ ఆర్గనైజర్ కట్టా.దామోదర్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ నాయకులు కట్టా.శ్రీనివాస్ రెడ్డి ,కోల.యల్లయ్య గౌడ్ ,కొడదల.సైదులు గ్రామ రైతుసోదరులు,కుంచం.నాగరాజు,కోడూరు.శీనివాస్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు....



# బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమానికి విరాళం



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 15 (మనం న్యూస్):** ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో త్వరలో నిర్వహించనున్న బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవాల కార్యక్రమానికి మాదిగ కుల సంఘం( హరిజన సంఘం) తరపున ఆ సంఘం అధ్యక్షులు గట్టు శ్రీను,మరియు పెద్దలు గడ్డమీది కనకయ్య, ఇంజమూరి నర్సింహాలు 50, 116 రూపాయలను స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ చేతులకు శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, అఖిల పక్ష నాయకులు యాస ఇంద్రా రెడ్డి, బొబ్బల ఇంద్రా రెడ్డి, రాచమల్ల సత్తయ్య, లోడి వెంకటయ్య, పోతగాని మల్లేశం, పంజాల వెంకన్న, కోరే మల్లేశం, గడ్డం దశరథ గౌడ్,గజరాజు కాశీనాద్, గుండెగాని ఐలయ్య, బొంత అంజయ్య, మరియు ఆ సంఘం సభ్యులు గట్టు ఎల్లయ్య, వేముల నర్సింహా, గట్టు శంకర్, నర్సింహా, అశోక్, శేఖర్, కూరెళ్ళ కిష్టయ్య, వేముల ముత్తయ్య, సూరారం రాము, కూరెళ్ల అనిల్, కొంగరి పరుషరాము, గట్టు చందు,పరుషరాము, రాజు, సూరారం క్రాంతి, కొంగరి విద్యా సాగర్, దుప్పల్లి సుధాకర్, గట్టు రాములు, గంగారపు రాజు, ఇంజమూరి మత్స్యగిరి పాల్గొన్నారు.